

4

వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ తనిఖీలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -329 శనివారం 4 ఏప్రిల్ 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి





ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం

చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ

ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్

**హైదరాబాద ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. **మిగతాది 2లో...**

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



2లో.

## అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం



చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా యూసీసీ అడ్డుకుంటుంది: అమిత్ షా

అసోంలో ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా

అసోంలో మరో ఐదేళ్లు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

2లో.

## బీఆర్ఎస్ క్లోజ్...

ఆ పార్టీ రోడ్డున పడింది : పీసీసీ మహేశ్ గౌడ్



**మంచిర్యాల్, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. 2లో...

## ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?



రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ

ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా

వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా

**న్యూఢిల్లీ ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా **మిగతాది 2లో...**

## స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

ఆనాడు మాట్లాడిన రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు

టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు

జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

2లో.



## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం -నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం



2లో.



4లో.

## అత్యంత అందంగా భూమి...

అద్భుతమైన ఫొటో విడుదల చేసిన నాసా

## కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం

కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్

తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా

సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి



2లో.

# ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులుపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చడ్డా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చడ్డాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చడ్డా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చడ్డా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

# స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

**ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు**

**టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

# టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన



మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంది అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ప్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

**నారాయణపేట్,, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):**

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.

గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు



కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

# బీఆర్ఎస్ క్లోజ్...

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్టాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) ద్వారా అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని గోల్‌పడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోదీ, అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ రోడ్ మ్యాప్ సిద్ధం చేశారని అన్నారు. మోదీ నాయకత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారని అన్నారు.

గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారని కాంగ్రెస్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. చొరబాటుదారులు అక్కడి ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకుబడిని సంపాదించడానికి ప్రయత్నించారని, ఇది ఉద్రిక్తతలకు దారితీస్తోందని అన్నారు.తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అసోంలో తమకు మరో ఐదేళ్లు సమయం ఇవ్వాలని కోరారు. రాష్ట్రానికి పూర్తిగా చొరబాటుల నుంచి విముక్తి కలిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అసోంలో యూసీసీని అమలు చేస్తామని అమిత్ షా అన్నారు.

## తెలంగానలో ఏం చేశారని కేరళం ప్రచారం వెళ్లారు

## సిఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** కేరళ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం చేశారని, కేరళలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీలకు మేం అన్యాయం చేశామని అంటున్నారు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసగించింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు కేరళలో గొప్పలు పలుకుతున్న రేవంత్.. భవిష్యత్‌లో తెలంగాణలోనూ అదే తరహా మాటలు చెప్పే ప్రమాదముందని అన్నారు.

# రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

## పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం

## -నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్ , ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.





## కరుణాపురంలో భక్తి పారవశ్యంలో

# సిలువ మార్గ యాత్ర





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** గుడ్ ఫ్రైడే సందర్భంగా ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో నిర్వహించిన పరిశుద్ధ సిలువ మార్గ యాత్ర భక్తి వాతావరణంలో ఘనంగా జరిగింది. గ్రామ వీధులన్నీ ఆధ్యాత్మిక భావాలతో నిండిపోయి, యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తులు ప్రార్థనలు చేశారు. విచారణ గురువులు ఫాదర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిలువ మార్గ యాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాత్రలో బైరపాక భార్గవ్ యేసు ప్రభు వేషధారణలో పాల్గొని భక్తులను ఆకట్టుకున్నారు. ఆయన ప్రదర్శన యేసు క్రీస్తు శిలువ ప్రయాణాన్ని ప్రత్యక్షంగా చూపించినట్టుగా ఉండి, భక్తుల్లో ఆత్మీయతను రేకెత్తించింది. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు, యువత పాల్గొని భక్తిశ్రద్ధలతో యాత్రలో నడిచారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శాంతి, ప్రేమ, త్యాగం సందేశాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, గ్రామ పెద్దలు, సెయింట్ అగస్టిన్స్ యూత్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యాపారస్తుల ఏకగ్రీవ నిర్ణయం.. కొత్త కమిటీ ఎన్నిక



**ధర్మసాగర్, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** వ్యాపారస్తుల ఐక్యతకు నిదర్శనంగా ధర్మసాగర్ కిరాణా & జనరల్ వ్యాపారస్తులు ఏకగ్రీవంగా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

అధ్యక్షులుగా చట్ల రాములు, కార్యదర్శిగా కల్లూరి నాగరాజు, ఉపాధ్యక్షులుగా దార పేతురు, కోశాధికారిగా అంకం శ్రీధర్‌ను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా ఎం.డి. లాల్ మహ్మద్, బొడ్డు భాస్కర్, మండల శ్రీనివాస్, బొడ్డు రణదీర్, వేముల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు వ్యాపారస్తుల సమస్యల పరిష్కారం, సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## బాల వికాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**రాయపర్తి/ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సన్నూరు గ్రామంలో బస్ స్టాప్ సమీపంలో బాల వికాస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ చిన్నపాక రజితరాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మూడు నెలల పాటు చలివేంద్రం నిరంతరంగా పనిచేసేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బాల వికాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస్ మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ, కోఆర్డినేటర్ ఇన్‌చార్జ్ సరిత, ఉపసర్పంచ్ చీకటి కరుణాకర్, వార్డ్ మెంబర్ మనిషా, కారోబార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్‌లో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు





**ధర్మసాగర్/హనుమకొండ, బ్యూరో ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విచారణ గురువు జ్యోతి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ బస్టాండ్ నుంచి రిజర్వాయర్ కొండపై ఉన్న సహాయమాత వరకు మొత్తం 14 స్థలాల్లో శిలువ మార్గాన్ని ఏర్పాటు చేసి, యేసు ప్రభువు శిలువ యాత్రను స్మరించుకున్నారు. భక్తులు యేసు ప్రభువు సిలువను మోస్తూ, ప్రార్థనలు చేస్తూ, భక్తి పరవశంతో పాల్గొనడం విశేషం. ప్రతి స్థలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, యేసు ప్రభువు అనుభవించిన కష్టాలను స్మరించుకున్నారు. ఫాదర్ జోజి బాబు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అనేది క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు అని, మానవాళి పాప విమోచన కోసం యేసు క్రీస్తు తన ప్రాణాలను త్యాగం చేసిన సందర్భాన్ని గుర్తుచేసుకునే దినమని తెలిపారు. ఆయన చూపించిన ప్రేమ, క్షమ, త్యాగం, సహన గుణాలు ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఇప్పటి సమాజంలో ద్వేషం, అసహనం పెరుగుతున్న నేపథ్యంలో యేసు క్రీస్తు బోధించిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతుందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమతో, క్షమాభావంతో జీవించాలని సందేశం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్లు, సిస్టర్స్, సంఘ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## బాధితునికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**రాయపర్తి/ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన నమోజు రాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హన్మకొండలోని గార్డియాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం పొందేందుకు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు పుల్ల ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభం

### పేదల సొంత ఇంటి కల సాకారం దిశగా అడుగు





**భీమదేవరపల్లి/ఏప్రిల్3 (జర్నలిస్ట్ వార్త):** భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సట్ల వీరస్వామి, వరమ్మల ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంత ఇంటి కల సాకారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి పేదవారికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. రెండో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతున్న నేపథ్యంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిదో వార్డులో మొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆ వార్డు సభ్యుడు నడిగోటి నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సట్ల వీరస్వామి, వరమ్మ దంపతులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సాయి నగర్ గ్రామ సర్పంచ్ మేకల వెంకన్నతో పాటు నాయకులు పత్తిపాక కొమురెల్లి, శిఖ ప్రభాకర్, బాబు, సురేష్, ప్రశాంత్, ఐలయ్య, సదానందం, వీరన్న, నరేష్, రాజేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**ధర్మసాగర్ /హనుమకొండ, బ్యూరో ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజారపు రత్నంను శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సిపిఐ జాతీయ నాయకుడు నారాయణ ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ దళితుల హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటం అవసరమన్నారు. సామాజిక న్యాయం కోసం ఉద్యమాలే మార్గమని, దళితులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్నే బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.





## శుభ శుక్రవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో



**తల్లాడ, /ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** శుభ శుక్రవారం సందర్భంగా తల్లాడ మండల కేంద్రంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, శిలువ మార్గం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు ప్రభువు శిలువ మార్గాన్ని స్మరించుకుంటూ విశేష ఏర్పాట్లు చేశారు. యేసు ప్రభువు తన శిష్యుల పాదాలు కడిగిన దృశ్యాన్ని గుర్తుచేస్తూ చర్చి ఫాదర్లు సంఘ సభ్యుల పాదాలను కడిగి వారికి రొట్టెలు అందజేశారు. విచారణ గురువు ఫాదర్ అజయ్ మాట్లాడుతూ మానవ లోకంలోని పాపాల నివారణ కోసం యేసుక్రీస్తు శిలువ వేయబడ్డారని తెలిపారు. ప్రేమ, క్షమాగుణం, స్నేహభావం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు అజయ్, జోసెఫ్, సహాయకులు మరియన్న, లూర్దుమాత సిస్టర్స్, సంఘ పెద్దలు, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాపం ఎవరిది?..

## భార్య అల్లుడి దగ్గర.. వికలాంగ కూతురు తండ్రి వద్ద

**ఎల్కతుర్తి, /ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** కుటుంబ కలహాలతో బాధపడుతున్న ఓ తండ్రి తన వికలాంగ కూతురి సంరక్షణపై న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటన ఎల్కతుర్తి మండల కేంద్రంలో వెలుగుచూసింది.

చిర్ల రమేష్ తండ్రి రాములు మీడియాతో మాట్లాడుతూ తనకు ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. పెద్ద కూతురిని చింతలపల్లి గ్రామానికి చెందిన రవిచందర్‌కు నాలుగేళ్ల క్రితం వివాహం చేసిచ్చినట్లు చెప్పారు. వారికి సంతానం కలిగినప్పటి నుంచి తన భార్య పెద్ద కూతురు ఇంటి వద్దే ఉంటూ, చిన్న కూతురిని



పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వికలాంగురాలైన చిన్న కూతురు మతిస్థిమితం లేకుండా ఉండి, తన అవసరాలు తానే చూసుకోలేని పరిస్థితిలో ఉందని తెలిపారు. ఆమె సంరక్షణ బాధ్యత తనపై పడడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎకరం భూమి విషయంపై కూడా విభేదాలు ఉన్నాయని, ఈ సమస్యపై పలుమార్లు పోలీస్ స్టేషన్లు, కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదని వాపోయారు.

ఇప్పటికైనా తన భార్య, అల్లుడు, పెద్ద కూతురు పై చర్యలు తీసుకుని తన వికలాంగ కూతురి సంరక్షణకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎస్సైను వేడుకున్నట్లు తెలిపారు.

# వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ తనిఖీలు

## ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా

### తనిఖీల్లో అక్రమ లావాదేవీలు, లంచాలు గుర్తింపు

### -భారీగా నగదు, నగలు, అనేక డాక్యుమెంట్లు స్వాధీనం

**వరంగల్,, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, డాక్యుమెంట్లు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల నుంచి స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్-1 జమాలపురం రామనరసింహారావు, రిజిస్ట్రార్-2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. ఇద్దరు అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో జరిపిన ఫోన్ పే పరిశీలించగా సుమారు రూ.42 లక్షలు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 70 రిజిస్ట్రేషన్ కాని డాక్యుమెంట్లను పరిశీలించారు. అదే విధంగా ఇద్దరు ఇళ్ల నుంచి రూ.24.61 లక్షల నగదును, 819.500 గ్రాముల బంగారు ఆభరణాలను, 2.600 కిలో గ్రాముల వెండి ఆభరణాలను, రూ.30 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్ట్రార్ల అక్రమ లావాదేవీలు, అనధికారిక వ్యక్తులతో వారు సాగిస్తున్న చీకటి ఒప్పందాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్ట్రార్లయిన జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. వీరిద్దరూ డాక్యుమెంట్ రైటర్లతో కలిసి





రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కేవలం ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలను మాత్రమే వీరిద్దరు ప్రాధాన్యత ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తేలింది. కార్యాలయంలో పూర్తి కాని సుమారు 70 డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు వాట్సాప్ చాట్ ద్వారా బట్టబయల య్యాయి. గత ఏడాది కాలంలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఈ ఇద్దరు అధికారులు సుమారు రూ. 42 లక్షలను లంచంగా తీసుకున్నట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది. కార్యాలయంలో సోదాల అనంతరం ఏసీబీ బృందాలు ఇద్దరి నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. వీరి ఇళ్లలో లక్షలాది రూపాయల నగదుతో పాటు భారీగా అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు కనుగొన్నారు. ఇక్కడ ఓ షాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. ఓ అధికారి ఇంట్లో రిజిస్ట్రేషన్ చేయని 254 ప్రభుత్వ పత్రాలు లభించడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన పత్రాలు అధికారుల

ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే కోణంలో ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు.

## క్రీస్తు సంఘంలో జస్వంత్ జన్మదిన వేడుకలు





**తల్లాడ,/ ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామ క్రీస్తు సంఘ మందిరంలో జస్వంత్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాట్ల కృష్ణార్జునరావు, సుష్మ దంపతుల చిన్న కుమారుడు జస్వంత్ జన్మదినాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిపించారు. ఈ కార్యక్రమం దైవ సేవకుడు శ్రీనివాసరావు, సేవకురాలు ఆధ్వర్యంలో భక్తి, ప్రార్థనలతో జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నరపోగు ప్రసాద్, రాణి, నల్లగట్ల శ్రీనివాసరావు దంపతులు, సంఘస్తులు జస్వంత్‌కు ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. దేవుని యందు భయభక్తులతో మంచి మార్గంలో ఎదగాలని ఆకాంక్షించారు.

## చలివేంద్రం ప్రారంభం.. ఎస్సై చేతుల మీదుగా





**వైరా/, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** వేసవిలో దాహార్తిని తీర్చేందుకు కనకగిరి గ్రామానికి చెందిన షేక్ లతీఫ్ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ లతీఫ్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. గత ఆరు సంవత్సరాలుగా వేసవికాలంలో ప్రజలకు తాగునీరు అందిస్తూ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలను తన ఆటోలో ఉచితంగా ఆసుపత్రికి తీసుకెళ్లడం, తిరిగి తీసుకురావడం గొప్ప సేవ అని కొనియాడారు. సేవ చేయాలన్న తపన ఉంటే ధనవంతులు కావాల్సిన అవసరం లేదని, రోజువారీ సంపాదనలో కొంత భాగాన్ని పేదల కోసం వినియోగించడం లతీఫ్ సేవా మనసుకు నిదర్శనమన్నారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజులను ప్రతి సంవత్సరం భరిస్తూ వారికి అండగా నిలవడం ఆదర్శప్రాయమన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, కవి-రచయిత ఐనాల సైదులు, ఉప సర్పంచ్ జంగా పుష్పావతి, వాకదాని శ్రీనివాసరావు, షేక్ సైదా, దుప్పటి కృష్ణారావు, హిమాం పాషా, మౌలాలి, తాటి వెంకటేశ్వర్లు, షేక్ జమీల్, నారపోగు తిరుపతిరావు, బొడ్డు హుస్సేన్, హరీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత అందంగా భూమి...

## అద్భుతమైన ఫొటో విడుదల చేసిన నాసా

**హైదరాబాద్ ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా, భూమికి చెందిన ఒక అద్భుతమైన చిత్రాన్ని విడుదల చేసింది. చంద్రుడి వైపు ప్రయాణిస్తున్న ఆర్టెమిస్-2 వ్యోమగాములు, తమ ఒరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి ఈ హై-రిజల్యూషన్ ఫోటోను తీశారు. ప్రస్తుతం ఈ చిత్రం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో భూగోళం మొత్తం నీలి, గోధుమ రంగులతో ప్రకాశవంతంగా



కనిపిస్తోంది. వాతావరణంలో ఏర్పడిన ఆకుపచ్చని అరోరా కూడా ఈ చిత్రంలో స్పష్టంగా కనువిందు చేస్తోంది. ఈ చిత్రాన్ని పంచుకుంటూ నాసా ఒక స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చింది. “చంద్రుడి వైపు మా వ్యోమగాములు ప్రయాణిస్తుంటే, మనమంతా కలిసి వారిని చూస్తున్నాం. ఈ చిత్రంలో కనిపిస్తున్నది మనందరి ఇల్లు, మన భూమి“ అని నాసా తన పోస్టులో పేర్కొంది. మానవులను తిరిగి చంద్రుడిపైకి పంపేందుకు నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ కార్యక్రమంలో భాగంగా ఆర్టెమిస్-2 మిషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

### దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

**మంచిర్యాల్, ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## చిన్ననాటి స్నేహితురాలికి అండగా మిత్రబృందం



**నర్సంపేట, /ఏప్రిల్ 3 (జర్నలిస్ట్ వార్త):** ఆపదలో ఉన్న స్నేహితురాలికి చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకుంది మిత్రబృందం. నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట గ్రామానికి చెందిన కోరే రజిత భర్త శ్రీనివాస్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఈ విషయం తెలిసిన రజిత చిన్ననాటి స్నేహితులు వెంటనే స్పందించారు. 20062007లో పదవ తరగతి చదివిన మిత్రబృందం సభ్యులు ఒక్కటై తమ వంతుగా రూ.25,500 ఆర్థిక సహాయం అందజేశారు. రజితకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె పదవ తరగతి పూర్తి చేసిన నేపథ్యంలో ఆమె ఉన్నత చదువులకు అండగా నిలుస్తామని మిత్రులు భరోసా ఇచ్చి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, సింగారపు సునీల్, మంద విక్రం, నాగరాజు, షేక్ ఇమామ్, గొట్టే రాజేందర్, దామోదర్ చారి, రజిని, శిరీష, స్వరూప, నాగవేణి, రమ తదితరులు పాల్గొన్నారు.

# ధనుష్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు
## : సంయుక్త మీనన్



మలయాళ చిత్ర పరిశ్రమ నుండి వచ్చి, టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'గోల్డెన్ లెగ్'గా గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి... సంయుక్త మీనన్. బింబిసార, విరూపాక్ష వంటి చిత్రాలతో తెలుగు పరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పవర్ స్టార్ పవన్ చిత్రం 'భీమ్లా నాయక్'తో సంయుక్త రేంజ్ నెక్ట్స్ లెవెల్ కి వెళ్లింది. తమిళనాడులో కూడా సంయుక్తకు భారీ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ధనుష్ సరసన 'సార్' (తమిళంలో వాతి) చిత్రంలో నటించిన అనుభవాన్ని ఆమె పంచుకుంది.

"ధనుష్ తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటారు. కానీ కెమెరా ముందుకు రాగానే అద్భుతమైన శక్తిని ప్రదర్శిస్తారు. ఆయన కథను ఎంచుకున్నారంటే అందులో కచ్చితంగా ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది" అని సంయుక్త ప్రశంసించింది. భవిష్యత్తులో మళ్ళీ ఆయనతో కలిసి నటించాలనే కోరికను ఆమె వ్యక్తం చేసింది.



వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన 'సార్' చిత్రం విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇందులో మీనాక్షి అనే బోటనీ లెక్చరర్ పాత్రలో సంయుక్త ఒదిగిపోయింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథాబలమున్న సినిమాలను ఎంచుకోవడమే తన విజయ రహస్యమని ఆమె స్పష్టం చేసింది.




# యోధుడిగా సాయి దుర్గ తేజ్..
## ఆసక్తి రేపుతున్న కొత్త సినిమా కాన్సెప్ట్ పోస్టర్!

సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లో 19వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. చూణు19 అనే వర్కింగ్ టైటిల్‌తో రానున్న ఈ సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. యుగాల నాటి రహస్యాలు, ఊహకందని శక్తుల నేపథ్యంలో ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది.విడుదలైన పోస్టర్‌లో సాయి తేజ్ ఒక దట్టమైన అటవీ ప్రాంతంలో శక్తివంతమైన యోధుడిలా నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించారు. ఆకాశంలో వింత మేఘాలు, ఒక రహస్య పర్వతం, కాంతి పుంజాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనికి 'యుగాల నాటి రహస్యాలు.. ఊహకు అందని అపరిమితమైన శక్తి' అనే క్యాప్షన్ జోడించడంతో ఇదొక మైథలాజికల్ టచ్ ఉన్న కాస్మిక్ అడ్వెంచర్ డ్రామా అని తెలుస్తోంది. ఇటీవల 'క' చిత్రంతో విజయం సాధించిన యువ దర్శకులు సుజిత్, సందీప్ ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నారు.

ఈ సినిమాతో సాయి తేజ్ నిర్మాతగా కూడా మారుతుండటం విశేషం. తన తల్లి పేరు మీద 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే బ్యానర్‌ను స్థాపించి, ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

## అద్దెకు స్వస్తి.. వాటా పద్ధతిలోకి
# సింగిల్ స్క్రీన్ థియేటర్లు



హైదరాబాద్‌లోని పలు సింగిల్ స్క్రీన్ థియేటర్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటివరకు కొనసాగిన అద్దె విధానానికి స్వస్తి పలికి, మల్టీప్లెక్స్‌ల తరహాలో పర్సెంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాలని నిర్ణయించాయి. నగరంలోని మొత్తం 23 థియేటర్లలో శుక్రవారం నుంచే ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఓ ప్రకటనలో తెలిపింది.ఇంతకాలం సినిమా ప్రదర్శన కోసం పంపిణీదారులు థియేటర్ల యాజమాన్యాలకు రోజువారీగా లేదా వారానికి ఇంత అని అద్దె చెల్లించేవారు. అయితే పెరిగిన నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలతో ఈ విధానం భారంగా మారిందని, థియేటర్ల మనుగడ కష్టమవుతోందని యాజమాన్యాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే పర్సెంటేజీ విధానంలోకి మారాలని నిర్ణయించాయి.కొత్త విధానం ప్రకారం, సినిమా విడుదలైన మొదటి వారం వసూళ్లలో 60 శాతం, రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం చొప్పున వాటాను డిస్ట్రిబ్యూటర్లకు ఇవ్వనున్నారు. మిగిలిన వాటాను థియేటర్ యజమానులు తీసుకుంటారు. ప్రముఖ పంపిణీదారులు సునీల్ నారంగ్, శిరీష్ రెడ్డి వంటి వారు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. అయితే, మైత్రీ మూవీ మేకర్స్‌కు చెందిన పంపిణీదారు శశిధర్ రెడ్డి ఈ కొత్త నిబంధనలకు అంగీకరించలేదని సమాచారం.ప్రస్తుతానికి 23 థియేటర్లతో ప్రారంభమైన ఈ విధానాన్ని, భవిష్యత్తులో దశలవారీగా తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లకు విస్తరించనున్నట్లు ప్రదర్శనకారులు తెలిపినట్టు ఫిల్మ్ ఛాంబర్ తన ప్రకటనలో పేర్కొంది.

## సోషల్ మీడియా క్వీన్‌గా
# హెబ్బా సందడి





: సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, హెబ్బా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తన రెగ్యులర్ అప్డేట్స్, వెకేషన్ ఫోటోలు మరియు గ్లామరస్ ఫోటోషూట్‌లను ఎప్పటికప్పుడు ఫ్యాన్స్‌తో పంచుకుంటూ ఉంటుంది. అందుకే ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోయింగ్ కూడా భారీగానే ఉంది. తాజాగా చేసిన ఈ బోల్డ్ ఫోటోషూట్ ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరోసారి నిరూపించింది. ట్రెండీ అవుట్‌ఫిట్‌లను క్యారీ చేయడంలో తనకు సాటి ఎవరూ లేరని ఈ చిన్నది మరోసారి ప్రూవ్ చేసుకుంది.ప్రస్తుతం హెబ్బా పటేల్ కేవలం సినిమాలకే కాకుండా వెబ్ సిరీస్‌లపై కూడా దృష్టి పెడుతోంది. నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటూనే, అప్పుడప్పుడు స్పెషల్ సాంగ్స్‌లో మెరుస్తూ తన గ్లామర్ పవర్‌ను చూపిస్తోంది. కెరీర్ ఆరంభంలో వచ్చినంత సక్సెస్ ఇప్పుడు లేకపోయినప్పటికీ, తన క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని తాజాగా వైరల్ అవుతున్న ఫోటోలే సాక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన ప్రాజెక్టులతో తెలుగు ప్రేక్షకులను పలకరించేందుకు హెబ్బా సిద్ధమవుతోంది. గ్లామర్ తో గెలుస్తున్న కుమారి: హెబ్బా పటేల్ తన బోల్డ్ లుక్స్‌తో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండటం కొత్తేమీ కాదు. కానీ ఈ సమ్మర్ లో ఆమె ఇస్తున్న స్టిల్స్ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి. తన అందచందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ఈ కుమారి రాబోయే సినిమాలతో బాక్సాఫీస్ వద్ద కూడా ఇలాగే అదరగొట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఏది ఏమైనా, తన గ్లామర్ దాడితో హెబ్బా మరోసారి ఇంటర్నెట్ సెన్సేషన్ అయిపోయింది.

# మగవాళ్లకు ఒక రూల్.. ఆడవాళ్లకు ఒక రూలా?
## : సమాజంపై మంచు లక్ష్మి ఫైర్



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు.

సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. "మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను" అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు.తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని లక్ష్మి పంచుకున్నారు. "నా పెళ్లి సమయంలోనే నా భర్తకు ఒక మాట చెప్పాను. నువ్వు ఏ పని చేస్తావో.. అదే పని నేను కూడా చేయగలను అని గుర్తుంచుకోమన్నాను" అని తెలిపారు. తన మాటల ప్రభావమో ఏమో కానీ, తన భర్త ఏదైనా చేయడానికి జంకుతారని, తను చేస్తే లక్ష్మి కూడా చేస్తుందనే భయం ఆయన మనసులో ఉంటుందని ఆమె సరదాగా పేర్కొన్నారు.